

# బార్కింగ్ డాగ్స్

వి. హెచ్. ఆర్. సుంకర

అటెండర్ 'యాదయ్య' ...
'సార్! మీకు ఫోన్'
అనగానే ... పరుగెత్తుకెళ్ళాను ... 'మొన్నీ మధ్యే' పరిచయమైన 'శిరీష' చేసిందేమోననీ!
''శిరీష' కాదు - అమ్మ!
నేను 'హలో' అనగానే ... ఉపోద్ఘాతం వగైరాలు లేకుండా -

'రేపు .. మీ ... అమెరికా తాతయ్య గారు ... సకుటుంబ సమేతంగా ... వేంచేస్తున్నారు! ఆఫీసుకు 'లీవు' పెట్టి ... నాలుగైదు 'సోపులు' .. ఓ అరడజను 'టవల్స్' - ఓ డజను .. 'ఆలౌట్లు' - ఓ హండ్రెడ్ ... తలనెప్పి మాత్రలు కొనుక్కుని ... వీలైనంత త్వరగా వచ్చేస్తే .. 'భూజు దులుపుడు...' ఇల్లు సర్దుడులాంటి కార్యక్రమాలనే 'జన్మభూమి' లెవెల్లో కాకపోయినా .. అమెరికా వారి లెవెల్లోనైనా ... చేయాల్సుంటుంది ... అర్థమైందిగా?' అంటూ ఓ బాంబ్ పేల్చేసి ... ఫోన్ ... పెట్టేసింది!

'కార్గిల్ దెబ్బకు' డీలాపడిపోయిన ... 'నవాజ్ షరీఫ్' లా ... తిరిగొచ్చి నా సీట్లో కూలబడిపోయాను.

అమ్మకు స్వయానా 'అన్నయ్యే..' అయినా... చూపూ ... వేషం ... మాటల్ని బట్టి ... ఆయనకు ... బంధుజనాలంతా ... 'అమెరికా తాతయ్యనే' బిరుదు ఇచ్చేసి ... ఆయన 'ఇండియా' లో కాలు మోపుతున్నారనగానే ... 'పాకిస్తానైనా' పారిపోటానికి ... ప్రబల ప్రయత్నాలు చేస్తున్నారంటే...' అమ్మో .. ఆయన గుర్తుకు రాగానే ... అరచేతిలో చెమటలు పట్టేశాయి!

కనిపించిన 'ప్రతి జీవినీ' పరామర్శించి ... ఇంకా ఇండియాలో అఘోరిస్తున్నందుకు - వీరలెవెల్లో సానుభూతి చూపించి - అమెరికా అద్భుతాల్ని ... అదృష్టాన్ని ... 'వామ్మో' అనుకునే లెవెల్లో వర్ణించి ... 'అంటే మన జీవితం ఇక్కడ వ్యర్థమైపోతోందా? అనుకునేట్లు చేసి ... ఆనందించడమే ... ఆయన రాకలోని ఆంతర్యమంటే ... మీకూ ... అర్థమై పోయుంటుంది? అంత పవర్‌ఫుల్ ... 'సుత్తివీరుడి ...' ఫస్ట్ టార్గెట్ ... నేనేనని!

ఆయన 'సుత్తి' దెబ్బకు మూర్ఛపోయామనుకోండి ... మన బిందెల్లో నీళ్ళు ... మన ముఖంమీదే చల్లి ... స్పృహ తెప్పించి మరీ 'బాదుడు' కార్యక్రమాన్ని కొనసాగించే ... 'అమెరికా వీరుడు...' మా .. 'అమెరికా తాతయ్య!'

ఆయన వస్తున్నట్టు కబురందగానే ... 'కాకిలా' ... ఎగిరి పోతారు ... క్యాంపుల పేరుతో ... 'డాడీ!'

ఇక ... అమ్మ ...

కొత్తలో ... సిన్సియర్‌గా ... 'హియరింగ్ ఎయిడ్' కు కొత్త బ్యాటరీ వేయించుకుని మరీ వినేది!

మూడో దండ యాత్రతో - 'జ్ఞానోదయ'మైనట్టుంది! 'మిషన్' ఆఫ్ చేసేసుకుని - అప్పుడప్పుడూ తలమాత్రం వూపడమనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ - తాతయ్య గారి నోరు ... మూతపడినప్పుడు మాత్రం ... 'ఆహా ... అలాగా?' 'అలాగట్రా అన్నయ్యా', 'సరి ... సరి' .. లాంటి 'స్టాక్ డైలాగ్స్' ని వాడుకుంటూ ఆయన దండయాత్రని సమర్థవంతంగా ... ఎదుర్కొంటోంది!

'మమ్మీ! మీ .. అన్నయ్యే కదా...' అంటే ...

'వాడి ... అమెరికా ... సొల్లంతా భరించే వాడెవడ్రా? ఏవో రెండు మూడు పొడిముక్కలు మాట్లాడితే - నాదేంపోయె? వాడికీ 'దురద తీరినట్లుంటుంది ... నాకేమో ... 'మ్యూట్' పెట్టుకుని ... 'అమెరికా - టీవీన్యూస్' వింటున్నట్లుంటుంది' అంటూ నవ్వేస్తుంది!

ఆఖరిగా ... మిగిలిపోయిన 'జీవి' ... నా చిన్నారి మరియు ఏకైక చెల్లెలు ... 'అవంతి.'

మొన్నటిదాకా ... 'హాస్టల్లో' వుండడం ... అనే మహద్భాగ్యం వలన 'అమెరికా' దెబ్బలు ... దానికి ప్రత్యక్షంగా తెలియవు! అంతా ... సెకండ్ హ్యాండ్ ... ఇన్‌ఫర్మేషనే.



కానీ ... ఈసారి మాత్రం తప్పించుకునే 'ఛాన్స్' లేదు! అయినా ... అదసలే 'ఫైర్‌బ్రాండ్ టైపే ...' కొంచెం 'పుష్' ఇచ్చి వదిలేస్తే ... తాతయ్య బుర్రమీదున్న ... ఆ కాసిని ... ఈకల్నీ' పీకి పోగుబెట్టే - గట్స్ వున్న ... ఘటం!

సర్ ఈసారి ... దాన్ని అడ్డం పెట్టుకుని .. 'ఆ తాతగార్ని' ఓ ఆట ఆడించాలనే నిర్ణయానికొచ్చి ... 'రిలాక్స్' అయిపోయాను.

❁❁❁

'బైక్' కు స్టాండేసి ... ఇంట్లోకి ఎంటరవుతుండగానే ... 'కాఫీ' కప్పుతో ... బోల్డంత ఆనందంతో ... ఎదురొచ్చింది ... 'అవంతి.'

వస్తూనే... 'అరేయ్ ... అన్నాయ్! మన 'విలన్ తాతయ్య' వస్తున్నట్టు స్టార్‌న్యూస్‌లో .. చెప్పార్రా అప్పట్నుంచీ ... నీ గురించే ఆలోచిస్తూ తెగ ఎంజాయ్ చేస్తున్నాననుకో! మొన్నటి దాకా ... 'రేడియో' లో 'సినిమాలు' విన్నట్లు విన్నాను - ఇప్పుడు ... టీవీలో సినిమా చూస్తున్నట్లు ... చూస్తా.'



ఉక్రోషంగా చూస్తున్న నన్ను ఇంకా 'టీజ్ చెయ్యాలన్నట్లు.. వాగేస్తోంది.

'సరే ... సర్ ... కొంచెం ... ఆగు ... అప్పుడు తెలుస్తుంది ... అమ్మాయికి' అంటూ ... అమ్మ.. సోఫాలో సెటిలైపోయింది.

ఆహా! అలాగా .. మాతాజీ! రెగ్యులర్‌గా ... టీవీలో తెలుగు ప్రోగ్రాములు చూసే నాకిదో లెక్కా..?

మా 'వార్డెన్ మేడం' ... మాకసలా 'తెలుగు ప్రోగ్రామ్స్' - ఎందుకు చూపిస్తుందో తెలుసా?

తెలీదూకాక తెలీదు!

మేము చాలా 'పొగరెక్కి' వున్నామట ... అందువలన ఆమె



'అడుగు జాడల్లో' నడవడం లేదట ... ఇలా తెలుగు కార్యక్రమాలు చూపిస్తే తప్పక దారికొస్తామని ... ఆమె 'ప్రగాఢ' నమ్మకమన్న మాట! అఫ్‌కోర్స్ ... ఓ వంద మంది 'అబలలు' ... ఆ కార్యక్రమాల్ని చూస్తూనే .. 'వాంతులూ' గట్రా చేసేసుకుని ... సరెండరైపోయారనుకో. మా బ్యాచ్ పది మంది పందుల్ని చూపించినా - బర్రెల్ని చూపించినా, కోతి ముఖాల్లాంటి 'యాంకర్స్'ని చూపించినా ... 'నిబ్బరంగా' నిలబడి ... సదరు శాల్తీల పైనే జోకులేసుకుని 'ఎంజాయ్' చేసేవాళ్ళం!

మా దెబ్బకు తట్టుకోలేక ... ఆ తల్లే మాకు సరెండరై పోయింది. ఈ 'ఏమెరికా తాతొక' లెక్కా ...?

అవంతి మాటల్లో కన్పించిన 'ధైర్యం' నాలో ఒక నూతన ఉత్సాహాన్ని ... నింపింది!

దాని మాటల్ని మెచ్చుకుంటూ .. 'షేక్' హ్యాండిచ్చి - 'అయితే ... తాతయ్యనో పట్టు పట్టేద్దామా? అన్నాను... అయాం ... 'రెడీరా! బట్ ... మమ్మీ? ఎంతైనా .. తనకి బ్రదర్ కదా? అనేసింది అమ్మనే చూస్తూ!

'ఆ ... అమెరికాపిచ్చోడికి తగిన బుద్ధి చెప్పాలని ... నాకూ వుంది. అయితే వాడితో వాదించాలనుకోవడం - మన టీవీతో - మన తలను బాదుకున్నట్లే! ఒకటి రెండు సార్లైతే .. ఎలాగోలా భరించొచ్చు గానీ ... ఈ భ్రష్టుడు ... అయిదు సంవత్సరాల నుండీ ... చెప్పిందే చెప్పి పిచ్చెక్కించేస్తున్నాడు! నాకూ 'అవస్థ'గానే వుంది ... ఏదో ఈ 'మిషన్' పుణ్యమాని ... తప్పించుకోగల్గుతున్నాను ... మీరేం చేస్తారో ... మీ ఇష్టం! ఆ వెధవ వాగుడు మాత్రం బందై పోయేలా చేయండి ...!

అమ్మ లైన్ క్లియర్ చేసేసింది!

'యూవార్ గ్రేట్ మమ్మీ! అంటూ ... ఎడాపెడా ముద్దులు పెట్టేసి ...

''మరి ... డాడీ ... వస్తే ... ఎలా' అంటూ మరో డౌట్ ప్రకటించింది.

'ఈ పిచ్చోడు' ... ఫ్లైటెక్కేదాకా ... మీ డాడీ ... 'స్టేట్ బౌండర్' దాటిరారు... మీకేం భయమక్కరలేదు' అంటూ అభయ హస్తాన్నిచ్చేసింది ... మమ్మీ.

'యా' ... 'హూ..' అంటూ అరుచుకుంటూ ... బెడ్ రూంలోకి దూరిపోయాం ... 'తాత గారి శాస్తికి' ... తగిన 'ప్లేన్' తయారు చేయడానికి..

ఓ రెండు గంటలు తలలు బద్దలు కొట్టుకున్నాక ... వెలిగింది 'లైటు' ... నాక్కాదు... ఫైర్‌బ్రాండ్ ... చెల్లాయికే ...

ఆ రాత్రి హాయిగా నిద్రపోయాం!

❀❀❀

మార్నింగ్ సిక్స్‌కే ... ఇంట్లో హడావుడి మొదలైపోయింది!

'పనవ్వ యాదమ్మ' ... బూజుకట్టెను .. పాత సినిమాల్లో 'కాంతారావు' కత్తి తిప్పినట్టు తిప్పేస్తోంది! ఆ సౌండ్‌కు అదురుకొని ... అమాంతం లేచి బాత్‌రూంలో దూరిపోయాను. స్నానం చేస్తుంటే అనిపించింది.

'అనవసరంగా హడావుడి పడుతున్నట్లు ... తాతగారు డైరెక్ట్‌గా ... 'అమెరికా నుండి రావడం లేదు. వారొచ్చి దాదాపు ఇరవై రోజులు దాటిపోయాయి. వారు ప్రస్తుతం ... వారి స్వగ్రామమైన ... 'డోకిపర్రు' నుండి ... మా ఇంటికి వేంచేస్తున్నారన్న మాట! డోకిపర్రు జనాల 'డొక్కలు' పగులగొట్టి - మా ఇంటికొచ్చి ... ఓ వారం రోజులు 'తిష్టవేసి' - మమ్మల్నందర్నీ ... ధన్యుల్ని చేసి ... వారి ఫ్రెండ్ కార్లో ... తిన్నగా విమానాశ్రయానికి వెళ్ళిపోవడమనేది ... వారి ... ప్రతి సంవత్సర ... కార్యక్రమమన్నమాట!

మమ్మల్ని ... 'టాటా' చెప్పడానికి ... 'ఎయిర్‌పోర్టుకు' కూడా .. రానీయరు...

'మీకెందుకు .. శ్రమ ... చెప్పండి?' అంటారు గానీ 'కారు కూడా లేని ముష్టి వెధవల్లారా! మీరు ఆటోలో అఘోరిస్తే ... నా 'అమెరికా ప్రిస్టేజ్ అంతా .. మూసీనదిలో కల్సిపోదూ?' అనేదే ... ఆయన మాటల వెనుకున్న ఆంతర్యమని .. అమ్మక్కూడా తెలుసు.

డ్రసప్ అవుతుంటే ... ట్రిమ్‌గా తయార్రై వచ్చేసింది 'అవంతి ...'

'ఔట్‌లుక్ ... బ్లూజీన్స్'లో ... 'యల్లో టీషర్ట్' టక్‌చేసి ... తన బారెడు ... జుట్టును ... 'బాబ్డ్ స్టైల్లో' కట్టుకుంది..

యు వార్ లుకింగ్ 'వెరీస్మార్ట్' ... అంటూ ... నా బాడీ స్ప్రేయిచ్చాను ...

'వావ్! అంటూ ... అది స్ప్రే చేసుకుంటుంటే వినిపించింది ... 'మారుతీ ఎస్టీమ్...' హార్న్ శబ్దం.

హడావుడిగా .. బయటకు పరుగెత్తాం! 'టై, కోటు ... హ్యాట్ లతో - చేతిలో చిన్న 'స్టిక్‌తో 'చార్లీ చాప్లిన్' మారువేషంలో వున్న ట్టున్నాడు ... దాదాపు రెండు చేతుల్నిండా ... పెద్ద పెద్ద వుంగరాలు తగిలించేశాడు ... అత్తయ్యేతో ... దేశంలోని 'బంగారాన్నం' తా 'సింగారించుకొని ... షికారు కొచ్చిన 'శ్రీలక్ష్మి'లా వుంది. వాళ్ళతో బాటు - వాళ్ళ మనమ రాళ్ళిద్దరూ ... రేసుకెళ్తున్న గుర్రాల్లా ... 'వీనస్' సిస్టర్స్ లావున్నారు!

మమ్మల్ని చూస్తూనే .. థర్టీ టూ ... ఆలవుట్ అయ్యేలా - ఇకిలించి ...

'ఏమి .. పిల్లకాయలూ ... కుశలముగా నుంటిరా' అని ... 'అవంతిని' పట్టిపట్టి చూస్తూ ...

'ఈ బాలిక నామము ... ఏ వన్ టీ ...' కదా ... చూస్తిరా ... నా ... 'గ్రేపక ... షెక్తీ ... ఎటుల గుర్తుంచుకుంటిని?' అన్నారు.

'చాలా భాగా .. గుర్తులుంచుకొంటిరి ... మీ పేరు ...' ఆంబోతుల అప్పల నాయుడు కదూ ... యామై కర్రెక్ట్? అంటూ రిటార్టిచ్చింది .. అవంతి.

తన పూర్తి పేరు అలా ... బహిరంగం చేయడంతో కంగుతిన్న 'అమెరికా ... నాయుడు తాతయ్య'' ష్హా ... ష్హా ... ష్హో... అంటూ ... నవ్వేసి .. ఏమనాలో తోచక -

'వెరీస్మార్ట్ ... గాళ్ ...' అన్నారు ... లోపల్లోపల పళ్ళు నూరు కుంటూ!

'నువ్వు దాన్ని చూసి ... అయిదేళ్ళయిపోయిందిగా ... అప్పుడు ... చాలా చిన్న పిల్ల' అంది అమ్మ ...

''ఔనౌను ... చాలా ... పెదిగిపోయినది ... సన్నముగా - పీల ముగా నుండెడిది ...'' అన్నారు మళ్ళీ ...

అవంతికి ... షళ్ళుమండిపోయినట్లుంది -

'మీరునూ ... పెదిగిపోయితిరి కదా! అప్పుడు ... రేస్ హార్స్‌లా వుండెడి వారు ... ఇప్పుడు ... ఓల్డ్‌బుల్‌లా ... వంగిపోయి తిరి కదా' ... అని ...

పదరా ... అన్నయ్యా అంది ...

మా ప్లాన్‌లో మొదటి అధ్యాయం .. వాళ్ళను ... అస్సలు కేర్ చేయక పోవడం ...!

మేమలా ... 'రెండు గంటలు ...' మా డ్రామా ట్రూప్ జనా లతో మంతనాలు చేసి ... వచ్చేసరికి ...

మా ఫ్లాట్స్ వాచ్‌మన్ 'గంగారాం' అతని భార్య 'యశోద' - 'చాకలి సమ్మయ్య ఫ్యామిలీతో' బాటు మరికొంత మంది ... అప్పుడే 'మతం' పుచ్చుకున్న 'కొత్త పిచ్చోళ్ళలా' కూర్చుని కుతూహలంగా చూస్తుంటే ... 'తాతయ్యా' మాత్రం మోడ్రన్ వేషంలో వున్న 'మహ ర్షిలా' ... ఉపదేశాలు చేస్తున్నారు.

అంటే ... 'వమెరికాలో' వణ్ణం తిన్రన్నమాట. మరేటి తింతారు బాప్' గంగారాం ... అనుమానం వ్యక్తం చేశాడు ...

'గా .. అమెకాలో ... చాకలి రేవులు గిట్లవుండవేటి సారూ! చాకలి సమ్మయ్య అడిగేశాడు..

'ఆడ ... ఆడ తల్లులేవలూ ... చీరలు కట్టుకోరటగందా ...

## ప్రైవసీ ప్రైవేట్ లిమిటెడ్





అంటోంది ఇంకా అట్టే పాతబడని ట్వింకిల్ ఖన్నా. ఏదైనా వ్యక్తి గతంగా పరిష్కరించు కోవా అంటే, ప్రైవేటుగా చేసు కోవాలిగానీ, అందరిలో కొచ్చి నగుబాటు కావడం మంచిది కాదు అంటోంది ఆరింద లాగా. ఏమిటో? ఏమైంది ట్వింకిల్‌కి? తాజా కనెక్షనేవన్నా బెడిసి కొట్టిందేమో? ట్వింకిల్‌నే ప్రైవేటుగా అడగండి సార్!

మరేటి కట్టుకుంతరు? గంగారాం భార్య యశోద అడిగింది.

అలాంటి ధర్మసందేహాలకు ... 'మహర్షి వేదవ్యాస్' లెవెల్లో సమాధానాలిస్తున్న తాత గారిని ... కావాలని డిస్టర్బ్ చేస్తూ ...

'గానీ ... ఎక్కడుంటిరి? అని అడిగింది అవంతి.

ఆమె ... 'స్నానంబుల' గదిలో ... వుండి యుంటిరి ... పోయి చూడుడు'

'ఏమీ! ... స్నానంబుల గదిలోనికి పోయి చూడమందురా?' బోల్డంత ఆశ్చర్యాన్ని అభినయిస్తూ అడిగింది ...

తప్పు అర్థమైన తాతాశ్రీ గారు ...

'ఆమె ... బయటకు వచ్చుదురు ... ఆ సమయంబున మాత్రమే చూడవలయునని ... మా .. మాట' - అన్నారు ...

అంతలో వచ్చేశారు ... మా ట్రూప్'

రెండో అధ్యాయానికి ... నాంది పలకడం కోసం.



వస్తూనే ... అందరూ ... ఆయన్ని విష్ చేశారు.
పరిచయాలైపోయాక ... 'అవంత్...' నోరిప్పింది!

'తాతగారూ! వీరందరూ ... మా కాలనీ ... 'కల్చరల్ క్లబ్' మెంబర్స్ ... ఈయన ప్రెసిడెంట్ ... ఆనందరావ్ ... కాని ... సన్మానములు చేయుటలో .. 'కుజిలీ'మెండుగా గల వ్యక్తి ... కావున ... అందరూ ... 'గులానంద లహరి' అని యెదురు - వారు ... మీకునూ ... సన్మానము చేసి ... తమ పేరును ... 'అమెరికా దేశమున' - వ్యాప్తి చేసుకొనవలెననెడి - ఆవేషముతోనున్నారు - మీరు - యస్సనిన-''

'సన్మానమా! నాకెందుకు? నాకెందులకు' ఆశ్చర్యాన్ని అభినయించారు ... లోలోపల ... ఆనందిస్తూనే.

## తీరిన పాట కోరిక



అమీర్ ఖాన్, సంజయ్ దత్‌ల కన్నా తానేమి తక్కువ కాదని నిరూపించాలని షారూక్ ఖాన్ ప్రయత్నం చేశాడు. తాను నటించి, నిర్మించిన 'దిల్ హై హిందుస్తానీ' చిత్ర పరాజయంతో నిరాశ చెందిన షారూక్ తాను పాట పాడి క్రేజ్ పెంచుకోవాలని 'జోష్' చిత్రంలో ఒక పాట పాడినట్లు ప్రకటించాడు. షారూక్‌తో పాట పాడించాలని ఆ చిత్ర సంగీత దర్శకుడు అను మాలిక్ మూడు సార్లు పాటను రికార్డ్ చేసి విశ్వ ప్రయత్నాలు చేశాడు. కానీ షారూక్ గొంతులోని అపస్వరాలను తొలగించలేకపోయాడు. చివరకు షారూక్ అపస్వరాలతో పాడిన భాగాలను మరో నూతన గాయనితో పాడించి అను మాలిక్ ఊపిరి పీల్చుకున్నాడు.

'మీ... సన్మానమునకు ... విజయవాడ రంభ గారినీ - గుడివాడ రవళి గారినీ - విక్టరీ వెంకటేష్‌గారినీ ... యువసామ్రాట్ ...' అంటూ - వీరతావెల్లో వూగిపోతున్న ... అక్బర్‌గాడు ... నేను కాలు తొక్కడంతో ... అర్ధాంతరంగా ... ఆపేశాడు!

'సన్మానమున .. నేనేమి ... మాట్లాడవలె' అడిగారు - తన్నుకొస్తున్న ఆనందాన్ని ... అదిమిపెట్టుకుంటూ ... 'తాతాశ్రీ' 'మీరేమియూ ... మాట్లాడనవసరం లేదు ... అప్పుడప్పుడూ ఔనన్నట్లు ... తలమ మాత్రం ఊపుచుండవలె?

ఫాదర్ పాత్రల్ని ... అవలీలగా పోషించే రాంబాబు అందుకున్నాడు! ''అయివచో వచ్చుదుము ... వచ్చుదుము ...' అంటూ తన అంగీకారాన్ని వ్యక్తం చేశారు.

అందరూ ... మహదానందంగా ... 'తాతాశ్రీ'కి 'షేక్‌హ్యాండిచ్చి' నన్ను చూసి ... కన్నుకొట్టి ... నిష్క్రమించారు!

'రేయ్ ... అన్నయ్యా ... అయిపోయాడ్రా ... 'మామయ్య' అదే ... 'అమెరికా తాతయ్య?'

అంటూ నా చెవిలో గుసగుస లాడింది ...

అవంతి.

❋❋❋

మా కాలనీ 'కమ్యూనిటీ హాల్లో' మొదలైంది సన్మాన కార్యక్రమం! 'తాతాశ్రీ' అండ్‌కోకి ... హారతులిచ్చారు... దండలేశారు ... విడియో ఏర్పాటు చేశారు ... ఓ గంట సేపు ఉపన్యాసాలు దంచేశారు!

ఆ కార్యక్రమాన్ని ... 'అవంతి' ఎంత బాగా 'మేనేజ్ చేసిందంటే ... ఎవరికీ ... ఆ సన్మానం ... ఓ నాటకమనే అనుమానమే రాలేదు... అంతా ... ఎంతో నేచురల్‌గా ... జరిగిపోతోంది ...

ఆఖరి సీన్ వచ్చేసింది! అంటే 'క్లైమాక్స్' అన్నమాట!

అప్పుడొచ్చారు ... మాజీ ఎంపీ ... మరిడేశ్వరరావు ... మైక్ ముందుకు - ఎంపీ అంటే 'మైక్ పిచ్చోడని' బిరుదున్నా ... ఆ సంగతి మాత్రం ఆయన కింతవరకు తెలీదు ... వస్తూనే ... అవంతి 'స్క్రిప్ట్' నమిలి మింగేసినట్లు ...

ఇప్పుడు 'తాతాజీ' గారి .. 'వితరణ' కార్యక్రమం. అంటే ... తాతగారు ... మామ్మగారు ... ఇద్దరూ .. తమ ఒంటిమీదున్న బంగారాన్ని ... దేశ రక్షణ నిధికి సమర్పిస్తారు ...' అంటుండగానే ... 'తాతశ్రీ'కి ముచ్చెమటలు పోసేశాయ్ ... అప్పటికే ... రెడ్‌క్రాస్ సంస్థ నుండి ... నిజంగా వచ్చిన వాలంటీర్లు - చేతిలో హుండీలతో - తాతగారి చుట్టూ చేరిపోయారు!

విధిలేని తాతగారు ... తన ఏడుపు ముఖం ... విడియోలో కనపడకుండా మేనేజ్ చేసుకుంటూ ... ఒక్కొక్కటీ తీయడం మొదలుపెట్టారు!

మళ్ళీ అందుకున్నారు ... ఎంపీ మరిడయ్య ...

'రేపు సాయంత్రం ఇదే టైంకి ... తాతాశ్రీ గారే స్వయంగా ... 'రక్తదాన శిబిరాన్ని' ప్రారంభించి ... అమెరికాలో కూడబెట్టుకున్న ... 'శుద్ధ' రక్తాన్ని ... ఓ ఇరవై లీటర్లు దానం చేస్తారని ... సభాముఖంగా మనవి చేస్తూ ... తాతగారు ... ప్రతి సంవత్సరం ... ఇలాగే వచ్చి ... 'ఇట్టాగే ... నిలువుదోపిడీ ఇస్తారని ... నొక్కి ... నొక్కి .. మరీ''

అమ్మ తన చీర చెంగు నోటికి అడ్డం పెట్టుకుని ... వచ్చే నవ్వును ఆపుకుంటోంది ... తన సోదరుని ... అవస్థ చూస్తూ ...

'అరే అన్నయ్యా ... ఎలా వుంది ... మన ప్లాన్' అంటే

'సూపర్ డూపర్‌గా వుందని .. షేక్‌హాండిచ్చాను! ఆ రాత్రికి రాత్రే ... 'తాతాశ్రీ అండ్‌కో ...' ఎవరికో సీరియస్ అని చెప్పి ... అర్జంటుగా ... మకాం ఎత్తేశారు!

ఇక జీవిత కాలంలో ... మళ్ళీ .. మా .. కాలనీ ఛాయలకు కూడా రారని ... వేరే చెప్పనక్కరలేదనుకుంటా!